# సూర్య

శనివారం 23 డిసెంబర్ 2023 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# నెల్లూరులో అట్టహాసంగా డ్రెస్ సర్కిల్ ప్రారంభం

## - సందడి చేసిన హీరోయిన్ కృతి శెట్టి..









**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** నెల్లూరు నగరంలోని నర్తకి సెంటర్లో ఉప్పెన ఫేం హీరోయిన్ కృతి శెట్టి చేతుల మీదుగా అట్టహాసంగా డ్రెస్ సర్కిల్ ను శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంకు నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసారు. ఈ సందర్భంగా హీరోయిన్ కృతి శెట్టి మాట్లాడుతూ డ్రెస్ సర్కిల్లో వేలాది రకాలడిజైన్ లతో వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నెల్లూరు జిల్లా వాసులను దృష్టిలో ఉంచుకొని

మిగతా 2లో

# ఎంపీ ఆదాల కార్యాలయంలో వైభవంగా ఫ్రీ క్రిస్మస్ వేడుకలు

## జిల్లా వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**నెల్లూరు,మేజర్న్యూస్:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జిల్లా వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫ్రీ క్రిస్మస్ కేక్ ను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కట్ చేసి క్రైస్తవ సోదరులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న దైవజనులు ప్రార్థన ద్వారా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఫ్రీ క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్ లు ప్రత్యేక ఆహ్వానితులుగా

మిగతా 2లో

# ఆడుదాం ఆంధ్ర ర్యాలీని విజయవంతం చేయండి

.. గ్రామీణ క్రీడలకు ముఖ్యమంత్రి ప్రోత్సాహం

.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** క్రీడలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. వివిధ క్రీడాంశాల్లో సంబంధించి మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలన్నా లక్ష్యంతోనే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ఆడుదాం ఆంధ్ర " కార్యక్రమానికి మద్దతుగా నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర వున్న సర్వోదయ కళాశాల ప్రాంగణం నుండి వీఆర్సీ సెంటర్ వద్ద వున్న బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు "మారథాన్ ర్యాలీ " నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని యువత తో క్రీడాకారులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని

మిగతా 2లో

# రాష్ట్రంలో టిడిపి పని అయిపోయింది

## - 2024లో మళ్లీ సీఎంగా జగన్మోహన్ రెడ్డి - నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్



**నెల్లూరు ,మేజర్ న్యూస్** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పని అయిపోయిందని నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. ఇప్పట్లో అపార్టీ కోలుకునే పరిస్థితి లేదని విమర్శించారు. శుక్రవారం ఆయన నగరంలోని 44వ డివిజన్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిడిపి పై నిప్పులు చెరిగారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పగటి కలలు కంటున్నారని, ఆ పార్టీకి ఎప్పుడు నూకలు చెల్లయని అన్నారు. తండ్రి చంద్రబాబు మూడు నెలలు జైల్లో ఉంటే కొడుకు లోకేష్ ఢిల్లీలో మకాం పెట్టడని, ఇలాంటి వ్యక్తులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతుందని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేగా అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని కితాబిచ్చారు. అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా సీఎం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. పేద ప్రజల అవసరాలను గుర్తించి, వారికి నిర్విరామంగా సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలు మళ్లీ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకునేందుకు ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్యే ఆశాభావం చేశారు. 2024లో వైయస్సార్ ప్రభుత్వం అధికారం చేపట్టడం తధ్యమని అనిల్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వం లో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు



## ఉదయగిరి సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి

**సీతారామపురం మేజర్ న్యూస్** రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల కంటే మిన్నగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు ఉదయగిరి సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.మండలంలోని అయ్యవారిపల్లి జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో శు క్రవారం 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు బైజుస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నాడు-నేడు కింద పాఠశాలలో అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు కల్పించడం, అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన, ఇంగ్లీష్ మీడియం, సబ్జెక్టు టీచర్ కాన్సెప్ట్ పథకాలు అమలు చేయడంతో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా, మిన్నగా నేడు ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని అయన పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది పాఠశాలలో సీట్లన్నీ భర్తీ అయి, అడ్మిషన్స్ క్లోజ్ అనే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలు చేరుకున్నాయన్నారు.
ఇప్పటివరకు జిల్లాలో రెండో విడతలో 64 కోట్లతో19168 ట్యాబులు పంపిణీ మొదలైందని, రాబోయే వారం రోజుల్లో పిల్లలందరికీ ట్యాబ్ లు అందజేయడం జరుగుతుందన్నారు. స్థితిమంతుల పిల్లలకు దీటుగా పేదింటి పిల్లలకు డిజిటల్ విద్యా అవకాశాలు కల్పిస్తున్నరన్నారు. ట్యాబ్ ఖరీదు రూ 17,500 కాగా, రూ 15,500 విలువ కలిగిన బైజ్యూస్ కంటెంట్ తో కలిపి రూ 33,000 విలువైన ట్యాబ్ ను అందిస్తున్నామన్నారు .పిల్లలకు డిజిటల్ విద్యా అందించాలని ట్యాబులు అందజేస్తుంటే కొంత మంది, దుష్ప్రచారం ప్రారంభించారని, అవరోధాలు సృష్టించి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని, ఇది మంచిపద్ధతి కాదని అయన అన్నారు. పిల్లల విద్యకు అవసరం మేరకే టాబ్ లో కంటెంట్ ఉంటుందని పిల్లలకు అనర్థాలు కలిగించేవి వుండవని చెడిపోయే అవకాశం లేదని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మండల వైస్సార్సీపీ అధ్యక్షులు చింతం రెడ్డి సుబ్బారెడ్డి, %యిఎం% కన్వీనర్ బాలినేని మాబయ్య సర్పంచ్ చింతన బోయిన దుర్గాప్రసాద్, ఏంఈఓ మస్తాన్ వలీ, ప్రధానోపాధ్యాయులు పి. సుధాకర్,దేవమ్మ చెరువు ఉప సర్పంచ్ లకిడి బ్రహ్మయ్య పి. వెంకట రెడ్డి,గుర్రం సుబ్బయ్య, పి. ఓబులేసు, ఈరి ప్రసాద్, కాజావలి, తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపేటలో తూనికలు కొలతల శాఖ అధికారుల దాడులు.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో శు క్రవారం నాడు లీగల్ మెట్రాలజీ గూడూర్ డివిజన్ కు చెందిన తూనికలు కొలతల శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. నాయుడుపేట పట్టణంలోని కిరాణా షాపులు చికెన్ మరియు చేపలు అమ్మే దుకాణాలు మొదలగు వ్యాపారాలు నిర్వహించే కొంతమంది అన్యాయంగా తూకాలలో వినియోగదారులకు తక్కువ తూస్తున్నారని ఫిర్యాదులు ఎక్కువ అవ్వడంతో తూనికలు కొలతల శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా తూనికల కొలతలు శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ లోకంలో తక్కువ కలవడం ద్వారా వినియోగదారులను తీవ్రంగా నష్టపరుస్తున్న అక్రమ వ్యాపారస్తులను ఉపేక్షించేది లేదని, చట్టపరిధిలో కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఏ వ్యాపారస్తుడైన తూకాలలో తమను మోసగించారని భావించినప్పుడు వినియోగదారులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సిఐ మల్లేశ్వరరావు కోరారు. ఈ దాడులలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు తో పాటు కే.పార్థసారథి, జి. సుధీర్, కే. శ్రీనివాసులు, కే. రమణయ్య మొదలగువారు పాల్గొన్నారు.

# విద్యకు పెద్ద పేట.



## - కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి.

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపేట వేస్తుందని కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు మండల కేంద్రమైన కోవూరు బాలిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేసిందని అయితే ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు నేడు కింద పాఠశాలలను ఆధునికరం చేసి కార్పొరేట్ తరహా విద్యను అందించటం జరుగుతుందన్నారు ముఖ్యంగా అమ్మఒడి పథకం ద్వారా ప్రతి విద్యార్థి పాఠశాలకు పోయే విధంగా అవకాశం కల్పించి హాజరు శాతాన్ని గణనీయంగా పెంచాలని గుర్తు చేశారు అలాగే విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారం అందే విధంగా ప్రత్యేక చొరవ తీసుకొని జగనన్న గోరుముద్ద ద్వారా మంచి భోజనాన్ని కల్పించడం జరిగిందని తెలిపారు ప్రతి పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు బాటలు వేసిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు ప్రస్తుతం ట్యాబులను పంపిణీ చేసి విద్యార్థులకు అనువైన విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు అనంతరం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఏఏబి చైర్మన్ దొద్దం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి సుబ్బారెడ్డి శ్రీలత తదితరులు పాల్గొన్నారు

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**గుర్తుపట్టుదానికి వీలులేని విధంగా గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన మండలంలోని వడ్డిపాలెం స్వర్ణముఖి నది ఒడ్డున చోటు చేసుకుంది.స్థానికులు స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా సమాచారం అందుకున్న ఎస్సై కె.శ్రీకాంత్ నది ఒడ్డుకు చేరుకొని మృతదేహన్ని పరిశీలించారు.పోలీస్ వివరాలు మేరకు మృతదేహం బాగా ఉప్పిపోయి గుర్తుపట్టలేని స్థితిలో ఉందని మృతునికి సుమారు 35 సంవత్సరాలనుండి 40 సంవత్సరాల మధ్య వరకు వయసు ఉండచ్చని వారు తెలిపారు.మృతదేహాన్ని పోస్ట్ మర్టం నిమిత్తం నాయుడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని వారు తెలిపారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి పలువురు నివాళులు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని చెంబేడు గ్రామంలో చోటు చేసుకుంది.స్థానికుల వివరాలు మేరకు చెంబేడు గ్రామ పంచాయతీ సర్పంచ్ పిన్నాబత్తిన ధరయ్య అన్న కుమారుడు పిన్నాబత్తిన భాస్కర్ అనారోగ్యంతో మృతి చెందాడు.గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స నిమిత్తం తిరుపతిలోని కార్పొరేట్ ఆసుపత్రి కి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు.మృతదేహాన్ని పోస్టు మర్టం అనంతరం చెంబేడు స్వగ్రామానికి తరలించారు.దీంతో మండలంలోని పలువురు నేతలు మృతదేహనికి నివాళ్లు అర్పించారు.ఇందులో భాగంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, స్థానిక నాయకులు వైసీపీ మండల కన్వీనర్ ఒబ్బు వెంటకటరత్నం, ఎంపీటిసి బెల్లపు వెంకటరాఘవరెడ్డి, తదితరులు మృతదేహనికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించి సోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా గ్రామంలో విషాద ఛాయలు అమలుకున్నాయి.

## ఎంపీ ఆదాల కార్యాలయంలో

# వైభవంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు







పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు వైవి రామిరెడ్డి, జిల్లా వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షురాలు ఏ షాలిని, ప్రధాన కార్యదర్శి దాసరి రాజేష్, స్వర్ణ వెంకయ్య, క్రిస్టియన్ సెల్ సీనియర్ నాయకులు సిహెచ్ దైవదీనం అలగర ప్రభాకర్, యేసు నాయుడు, అశోక్ దాస్, కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, మొయిళ్ళ గౌరీ, తాళ్లూరు అవినాష్, పార్టీ సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్, మల్లు సుధాకర్ రెడ్డి, మంగళ పూడి శ్రీకాంత్, మేఘనాథ్ సింగ్, జీవీ నాయుడు, ముడియాల రామిరెడ్డి, పాతపాటి పుల్లారెడ్డి, మొయిల్లా సురేష్ రెడ్డి, బాబ్జి యాదవ్, నెల్లూరు ప్రసన్న రెడ్డి, కొండేటి శివారెడ్డి, మాదా బాబు, పాతపాటి ప్రభాకర్, వేమిరెడ్డి మల్లికార్జునెడ్డి, జి వంశీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ నాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెల్లూరులో అట్టహాసంగా

# డ్రెస్ సర్కిల్ ప్రారంభం

ప్రాథమికంగా షాపింగ్ మాల్ను నిర్వాహకులు అందుబాటులోనికి తీసుకొని వచ్చారన్నారు. నిర్వాహకులు గోపాల్ రెడ్డి హరీష్ రెడ్డి మాట్లాడుతూ తమ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం సందర్భంగా అనేక ఆఫర్లు ఉన్నాయని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంశీధర్ రెడ్డితో పలువురు రాజకీయ నేతలతో పాటు షోరూం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

## ఆడుదాం ఆంధ్ర ర్యాలీని

# విజయవంతం చేయండి

విజ్ఞప్తి చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి జీవి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడలకు పూర్వ వైభవం తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం హర్షనీయమన్నారు.
అనంతరం ఆడుదాం ఆంధ్ర పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నేతలు రాజశేఖర్ రెడ్డి,వంశీ బాబు, వేణు, కృష్ణారెడ్డి, రఫీ, వెంకట్ రెడ్డి పలువురు నేతలు పాల్గొన్నారు

## అదాని వరల్డ్ స్కూల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**ముత్తుకూరు డిసెంబర్ 22 (మేజర్ న్యూస్)** గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినం పురస్కరించుకుని ఘనంగా జాతీయ గణిత దినోత్సవం జరిగింది. ఈ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సిరియాల సత్యనారాయణ జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు గణితం పై అవగాహన కలిగి ఉండాలని సరైన మార్గంలో అభ్యాసం జరిగితే గణితంలో సులువుగా అత్యధిక మార్కులు సాధించగలరంటూ తెలియజేశారు. అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థులు అంకెలతో విలువలతో కూడిన నృత్యాలు మరియు నాటకాలను అద్భుతమైన ప్రదర్శన చేశారు. ఉపాధ్యాయులు తరగతులు వారిగా అనేక అంశాలలో గణిత నమూనాలను తయారు చేసి వివరిస్తూ ప్రదర్శనలు చేశారు. ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రదర్శనను పరిశీలించి వారి సృజనాత్మకతను ప్రశంసించారు. ఇందులో అద్భుతంగా ప్రదర్శన ఇచ్చిన వారికి ప్రశంసా పత్రాలను కూడా అందజేశారు. విద్యార్థులకు క్విజ్ మరియు పి పి టి ప్రెసెంటేషన్ చార్ట్ ప్రెసెంటేషన్ వంటి పోటీలను నిర్వహించామని అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను కూడా అందజేశామని ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయ బృందం సునీల్, సుస్మిత, తస్లీమ్ మరియు ఇతర ఉపాధ్యాయులు, సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 23న వైకుంఠ ఏకాదశి



**ముత్తుకూరు డిసెంబర్ 22 ( మేజర్ న్యూస్)** ఈనెల 23వ తేదీన వైకుంఠ ఏకాదశిని సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని జ్యోతిష శిరోమణి డాక్టర్ జి వి బి మురళీకృష్ణ శుక్రవారం తెలిపారు. ఈ పండుగనే శాస్త్రీయంగా ముక్కోటి ఏకాదశిగా పిలవబడుతుందన్నారు. ఈ నేపధ్యంలో సూర్యోదయం సమయం నుండి ఉదయం7.13 నిమిషాల వరకు ఏకాదశి ఉంటుందని జ్యోతిష శిరోమణి అన్నారు . వేకువ జామున ఉత్తర ద్వార దర్శనం, విష్ణు సహస్రనామ పారాయణంవి శేష ఫలితం ఇస్తుందని తెలిపారు. విష్ణు ఆలయాల సందర్శన, కార్తీక దామోదరుని దర్శనం పుణ్యఫలం ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. భరణి నక్షత్రంతో కూడిన వారం వస్తున్న సందర్భంగా మహాలక్ష్మి అమ్మవారి పూజలకు చాలా మంచిదని ఆయన తెలిపారు.

### కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

**పొదలకూరు మేజర్ న్యూస్..** ప్రతి ఒక్కరూ కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ప్రాథమిక దశలోనే దానిని గుర్తిస్తే కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించవచ్చని పొదలకూరు సెక్టార్ డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ మోహన్ రావు అన్నారు. శుక్రవారం స్థానిక విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు లెప్రసీ, హెచ్ఐవి, అంటువ్యాధులు, అంటు వ్యాధులు కానీ వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీపీఎంఓ మోహన్ రావు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నుంచి జనవరి 12వ తేదీ వరకు కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించే (ఎల్సిడిసి) కార్యక్రమం జరుగుతుందన్నారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, చర్మం ఉబ్బెత్తుగా బత్తాయితొక్కలా ఉండటం,నొప్పిలేని బొడిపెలు లాంటి కుష్టు లక్షణాలను గుర్తించి ప్రాథమిక స్థాయిలోనే చికిత్స పొందితే కుష్టు వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో బిట్ - 2 ఎం.ఎల్ హెచ్.పీ మణి చందన, ఏ ఇన్ఎన్ఎం హైమావతి ,ఆశా కార్యకర్త ప్రభావతి, విజ్ఞాన్ కాలేజ్ ప్రిన్సిపాల్ సుబ్బారావు,అకడమిక్ ఇన్చార్జ్ చల్లా.వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బడిచేరని వీధి బాలల అడుగులు



**వీధి బాలల విధిరాత ఇంతేనా?**

**వీధుల్లో మగ్గుతున్న బాల్యం పట్టించుకోని అధికారులు....**

**కొండాపురం, మేజర్ న్యూస్:** బాల్యం ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత అపురూపమైనది, ఆనందకరమైనది. గడిచిన బాల్యం తిరిగి రాదు. అభం శుభం తెలియని బాల్యం అందరికీ ఒకేలా ఉండదు. అమ్మ నాన్న ఉండి బడికి వెళ్లి అక్షరాలు దిద్దుకుంటూ పాఠాలు చదువుకునే బాలలు కొందరైతే తమకంటూ ఎవరూ లేక వీధులలో చిత్తుకాగితాలు ప్లాస్టిక్ సీసాలు ఏరుకుంటూ ఎవరో విసిరిన చిల్లరితో, ఇంకెవరో పెట్టిన అన్నం మెతుకులు తింటూ బాల్యాన్ని నెట్టుకొస్తున్నారు మరికొందరు. విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు ఐదు నుంచి 18 ఏళ్ల వయస్సు గల ప్రతి ఒక్కరు పాఠశాలకు వెళ్లాలని విద్యా హక్కు చట్టం చెబుతుంది. కొన్నిసార్లు కొన్ని సంఘటనలు చూస్తే ఈ చట్టాలు కాగితాలకే పరిమితం అయ్యాయా అనిపిస్తుంది. జూలై 5 నుంచి పాఠశాలల పునః ప్రారంభించారు. ఉదయాన్నే కొందరు పిల్లలు యూనిఫామ్ తో వీపుకు బ్యాగు ధరించి ఆనందంగా పాఠశాలలకు వెళుతూ కనిపిస్తున్నారు. కొందరు చిరిగిన దుస్తులతో చింపిరి జుట్టుతో వీపున చిత్తు కాగితాల సంచితో పొద్దస్తమానం వీధుల్లో తిరుగుతూ కనిపిస్తున్నారు. ఇటువంటి వీధి బాలల బాల్యం దయనీయంగా ఉంది.వీరి గురించి అధికారులు పట్టించుకోవడం లేదు. దారిద్రంతో కొందరు, తమకంటూ ఎవరూ లేక అనాధలుగా మరికొందరు వీధులలో యాచిస్తూ, దుకాణాలలో పనిచేస్తూ బాల కార్మికులుగా మగ్గిపోతున్నారు. వీధి బాలలను, బాల కార్మికులను గుర్తించడానికి పోలీస్ శాఖ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని చేపడుతుంది. ఈ కార్యక్రమాన్ని జూన్ నెలలో చేపడితే బాల కార్మికులను బడిబాట పట్టించడానికి ఉపయోగపడుతుంది. వీధి బాలలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని వసతి గృహాల్లో ఉంచి చదువు చెప్పించాలి. అప్పుడే వారి బాల్యం ఆనందంగా మారుతుంది. స్వచ్ఛంద సంస్థలు కూడా బాల కార్మికులను బడిబాట పట్టించడానికి తమ వంతు సహకారం అందించాలి.

## సమస్యల పరిష్కారానికే రచ్చబండ

**ఉదయగిరిమేజర్ న్యూస్:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించేం దుకే రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగో పాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లి, లింగంనేనిపల్లి గ్రామాలతోపాటు ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉన్న ఉదయగిరి-బండగానిపల్లి ఘాట్రోడ్డును పూర్తి చేయాలని, భూములు మంజూరు చేయాలని, సోమశిల జలాలను మెట్ట ప్రాంతానికి తీసుకురావాలని కోరారు. స్పందించిన ఆయన త్వరలో ఘాట్రోడ్డు నిర్మాణం పూర్తి చేయడంతో పాటు సోమశిల జలాలను తీసుకొస్తామని, అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడతామ న్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ జీ.ఓబులరెడ్డి, మాజీ మండల వైసీపీ కన్వీనర్లు అక్కి భాస్కరెడ్డి, మూలె సుబ్బారెడ్డి, సర్పంచులు లక్కు రమణమ్మ, కె.వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ కె.కృష్ణారెడ్డి. నాయకులు అక్కులరెడ్డి, కొండా రాజమోహన రె డ్డి,



దేవసాని సుధాకర రె డ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ భావాలతో బిజెపికి ఆకర్షితుడనై

## అధిష్టానం ఆదేశిస్తే ఉదయగిరి నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీకి సిద్ధం..!

**ఎం ఆర్ ఆర్ ట్రస్ట్ ద్వారా ఇప్పటికే విస్తృత సేవలు..!**

**ప్రముఖ పారిశ్రామికవేత్త ముడమాల్ల రమేష్ రెడ్డి..!**

**వింజమూరు మేజర్ న్యూస్** తన చిన్నతనం నుండి ఆర్ఎస్ఎస్ భావాలు కలిగి విద్యాభ్యాసం సమయంలో తమ స్నేహితులతో కలిసి ఏ బి వి పి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనే వాడినని భరతమాత బిడ్డగా పుణ్యభూమి ఋణం తీర్చుకోవాలన్న సంకల్పంతో ఇప్పటికే ఎం ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రముఖ పారిశ్రామికవేత్త సీనియర్ నాయకులు ముడమాళ్ళరమేష్ రెడ్డి తెలిపారు. వింజమూరు లోని రోడ్లు భవనాల విశ్రాంతి భవనంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం సీతారాంపురం మండలం బసినేనిపల్లి గ్రామానికి చెందిన రమేష్ రెడ్డి హిందూ మనోభావాలతో బిజెపి పార్టీ కి ఆకర్షితుడనై ఆ పార్టీలో కొనసాగాలని నిర్ణయించుకున్నాను అన్నారు. భారతదేశాన్ని కాపాడే ఏకైక పార్టీ బిజెపి అన్నారు. మొదటినుండి మాది రాజకీయ కుటుంబం అని మా పెద్దల ద్వారా అనేక రాజకీయ అనుభవాలు నేర్చుకున్న నేను మెట్ట ప్రాంత వాసులకు సేవ చేయాలన్న తపనతో ఎం ఆర్ ఆర్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. ముఖ్యంగా విద్య ద్వారానే పేదరికం నిర్మూలించవచ్చు అన్న సంకల్పంతో అనేక ప్రాంతాలలో ప్రత్యేక ట్యూషన్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో కూడా మంచి గుణాలు



నేర్పించడంతోపాటు వారిలో చైతన్యం తీసుకురావడం సేవా భావాలు పెంపొందించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే వెంటనే స్పందించే గుణం ఉన్న నేను రాజకీయంగా ఎదిగితే అవినీతిని అంతం చేయడమే కాకుండా మెట్ట ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇప్పటికే బిజెపి పార్టీ పెద్దలతో సంబంధాలు కలిగిన నేను అనేక మంది పెద్దలను కలిశానన్నారు. నియోజకవర్గంలోని బిజెపి పార్టీ నాయకులతో కలసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో అనేకమంది బంధువులు స్నేహితులు ఉన్నారని వారి ద్వారా పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకు వెళ్తామని తెలిపారు. ఐక్యంగా సమిష్టిగా కృషి చేసి నియోజకవర్గంలోని నాయకులు జిల్లా పెద్దల ఆశీస్సులతో పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఉదయగిరి నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. అందులో భాగంగా అనేక గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. పార్టీ ఆదేశిస్తే పోటీ చేస్తా లేదంటే పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# రసాభాసాగా మున్సిపల్ కౌన్సిల్‌సమావేశం











### -స్వపక్షంలో విపక్షం ... ఆగ్రహించిన ప్రతిపక్షం....

### -అర్ధాంతరంగా సమావేశం ముగింపు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో శుక్రవారం .జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసాగా మారి, ఆగ్రవేశాల మధ్య అర్ధాంతరంగా ముగించాల్సి వచ్చింది. శుక్రవారం సాయంత్రం మున్సిపల్ కమీషనర్ బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సభ ఆరంభంలోనే అందరివద్ద సంతకాలు సేకరిస్తుండగా వైసిపి రెబల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి సంతకం చేయకుండా మినిట్స్‌బుక్ చూపాలని పట్టుబట్టారు. అన్నిదపాలు అడిగినా చూపడం లేదని, చికటిగదుల్లో కూర్చొని తీర్మానాలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మినిట్స్‌బుక్‌ను బహిర్గతం చేయరాదని చైర్‌పర్సన్ చెప్పడంతో ఆవిధంగా రాతపూర్వకంగా ఇవ్వాలని సూరా కోరారు. తొలుత సమావేశం జరగనివ్వాలని, మినిట్స్‌బుక్ త్వరలో చూపుతామని చైర్‌పర్సన్ పేర్కొనడంతో సూరా మౌనంగా కూర్చున్నారు. అనంతరం అజెండాలో 58అంశాలను కమీషనర్ ఆదేశాలమేరకు కార్యాలయ ఉద్యోగి రమేష్ చదివి విన్పించారు. పూర్తియిన అనంతరం సూరా భాస్కరరెడ్డి లేచి వర్షాల్లో కూడా కనీసం బ్లీచింగ్ చల్లలేదని, మలాథియాన్ పిచికారీ చేయలేదని, అనేకమంది జ్వరాల బారినపడుతున్నారని, ప్రజారోగ్యం గాలికొదిలారని, మినిట్స్‌బుక్ చూపడం లేదని, కార్మికులకు రెండునెలలుగా జీతాలు ఇవ్వలేదని, బకాయిలు చెల్లించలేదని,నూతన బస్టాండును మున్సిపాలిటీకి స్వాధీనం చేసుకుంటారా లేదా, అక్కడ సమస్యలు పరిష్కరిస్తారా లేదా అని ప్రశ్నించడంతోపాటు నెల్లూరుపాళెం వద్ద దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి విగ్రహ ఏర్పాటుకు మున్సిపల్ నిధులు 25లక్షల రూపాయలు వినియోగించారని ప్రజలు చర్చించుకుంటున్నారని, ఇది వాస్తవమేనా అని ప్రశ్నించారు. ఇంతలో కౌన్సిలర్ తిరుపతమ్మ లేచి సమస్యలు చర్చించకుండా ఉద్దేశపూర్వకంగా ఏదోఒక ఆరోపణలు చేయడమేనా అని సూరానుయ ప్రశ్నిస్తూనే అన్నివార్డులకు సమంగా నిధులు కేటాయించాలని, బ్లీచింగ్ చల్లాలని, మలాథియాన్ పిచికారీ చేయించాలని కమీషనర్‌ను కోరారు. అనంతరం కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి లేచి అభివృద్ధి గురించి మాట్లాడుతూ రియల్‌ఎస్టేట్స్ గురించి మాట్లాడుతూ అటు ప్రతిపక్షాలు పట్టించుకోలేదనడంతో తెలుగుదేశం కౌన్సిలర్లు షేక్ గౌస్‌బాషా, మాదాల శ్రీనివాసులునాయుడులు తీవ్రంగా స్పందించి ఆగ్రహావేశాలతో మాట్లాడసాగారు. ప్రతిపక్షాలు కళ్ళుమూసుకొని ఉన్నారంటారా, అధికారపార్టీ కౌన్సిలర్లు రియల్టర్లవద్ద ఎంతెంత లంచాలు తీసుకున్నది తమకు తెలుసని, ఆధారాలున్నాయని, రుజువుచేస్తామని, ప్రతి అంశంలో, సమస్యలపై తాము స్పందిస్తూనే ఉన్నామని , అధికారం శాశ్వతమనుకుంటున్నారని, సమావేశాలకు వచ్చేది గొప్పలు చెప్పుకోవడానికా అని ప్రశ్నించసాగారు. సమావేశం రసాభాసగా మారడంతో కొందరు అధికారపార్టీ కౌన్సిలర్లే గౌస్‌బాషా, శ్రీనివాసులునాయుడు సీట్లవద్దకు వచ్చి బుజ్జగించసాగారు. నిధులకేటాయింపులో వివక్ష చూపుతున్నారని కూడా గౌస్‌బాషా, శ్రీనివాసులునాయుడు ఆరోపించసాగారు. పరిస్థితిని చూస్తూ అందరూ సంయమనం పాటించాలని, అజెండాలోని అంశాలనే మాట్లాడాలని, సభను సాఫీగా జరగనివ్వాలిని కోరిన చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ గొడవసాగుతుండడంతో సమావేశాన్ని ముగిస్తున్నామంటూ లేచి వెళ్ళిపోయారు.. వైసిపి రెబల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి నేలపై బైఠాయించి తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేయసాగారు. అందరూ వెళ్ళిపోవడంతో ఆయన కూడా నిష్క్రమించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, షేక్ సర్దార్, కౌన్సిలర్లు చెరుకూరు కామాక్షయ్యనాయుడు, షేక్ మహబూబ్‌బాషా, పొడమేకల పెంచలయ్యయాదవ్, మొలబంటి రాజశేఖర్, దగ్గుమాటి శివకోటారెడ్డి, కోడూరు కౌసల్యమ్మ, సయ్యద్ నౌషాద్‌బేగమ్, దిల్షాద్‌బేగమ్, తుమ్మల త్రివేణి, గంధళ్ళ వేణు, మున్సిపల్ కార్యాలయ మేనేజర్ మోహనకుమారి, ఆర్ఐ సయ్యద్ ఖాసిమ్, ఏయి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలను నిర్లక్ష్యం చేయడం అత్యంత విచారకరం

### -రాస్తారోకోతో నిరసన





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం రాష్ట్రంలో అంగన్‌వాడీకేంద్రాల్లో పనిచేసే లక్ష మంది నిర్లక్ష్యం చేయడం అత్యంత విచారకరమని, తమకోర్కెలను ఆమోదించకుండా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి సచివాలయ ఉద్యోగులచే నిర్వహించబూనడం దుర్మార్గమని అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టుకమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ షేక్ సంధాని, సిఐటియు మండల కార్యదర్శి కొండమూరు హజరత్తయ్యలు పేర్కొన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం ఈనెల12వతేదీనుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె శుక్రవారానికి 11వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులంతా ఇందులో భాగంగా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై రాస్తారోకో కూడా నిర్వహించి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు సమాజంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు విశేషసేవలందిస్తుండగా వారికి కనీసవేతనాలు చెల్లించకపోవడం విచారకరమని, వారు కోరుతున్నవి గొంతెమ్మకోర్కెలు కాదని, న్యాయమైన వారి కోర్కెలు ఆమోదించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీకేంద్రాల తాళాలు పగులగొట్టించి విఆర్వోలు, వాలెంటీర్లు, సచివాలయ సిబ్బందితో కేంద్రాలను నిర్వహించడం అత్యంత దారుణంగా ఉందని, న్యాయమైన తమ కోర్కెల సాధనకు శాంతియుతంగా తమ హక్కుగా ఉద్యమం నిర్వహిస్తుంటే అణగదొక్కేయత్నం, ప్రత్యామ్యాయత్నం చేయడం దుర్మార్గమని, ఇప్పటికైనా న్యాయమైన కోర్కెలను ఆమోదించాలని కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెచేస్తుండగా ప్రభుత్వం ఏమాత్రం కనికరించకపోవడం, ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని రాధ తీవ్రంగా విమర్శించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీటిని విడుదలచేయాలి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు చెరువు ఆయకట్టుదారులైన రైతులకు వెంటనే సాగునీటిని విడుదల చేయాలని బిజెపి నాయకులు, రైతులు కోరారు. బిజెపి నాయకులు, రైతులు శుక్రవారం ర్యాలీగా ఇరిగేషన్ కార్యాలయానికి వెళ్ళి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రావూరు వెంకటేశ్వర్లుకు పరిస్థితి వివరించి నీటి విడుదల ఆవశ్యకతను వివరించారు. నార్లు పోసుకునేందుకు, నాట్లువేసుకునేందుకు నీరులేక రైతులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని, వర్షాభావంతో ఆందోళనగా ఉండగా ఇటీవల తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురవడంతో చెరువుకు ఓమోస్తరు నీరు వచ్చి చేరాయని, సోమశిల ప్రాజెక్టునుండి కూడా నీరు రానున్నాయని, అందువలన వెంటనే నీటిని విడుదల చేయాలని వారు కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి ఈవిషయాన్ని తీసుకెళతామని, వారి ఆదేశాలమేరకు చర్యలు తీసుకుంటామని ఇ.ఇ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, సీనియర్ బిజెపి నాయకుడు, ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు వాసిపల్లి సుధాకర్‌రెడ్డి,బిజెపి నాయకులు కరటంపాటి సుధాకర్, సుమంత్‌రెడ్డి, బత్తల కృష్ణయ్య, గున్నం నారశింహారెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నువ్వురుపాడులో నూతన రామాలయనిర్మాణానికి భూమిపూజ





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం నువ్వురుపాడు గ్రామ అరుంధతీయవాడలో నూతన రామాలయ నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు. ఈకాలనీలో రామాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి 10లక్షల రూపాయల నిధులను తిరుపతి,తిరుమల దేవస్థానం నిధులనుండి మంజూరు చేయించారు. దాంతో పనులకు శ్రీకారం చుట్టారు. అర్చకులు రామయ్యస్వామి తదితరుల వేదమంత్రాలతో భూమిపూజా కార్యక్రమం నిర్వహించగా ఉభయకర్తలుగా దేవరపాటి వెంకటేశ్వర్లు,-దొరసానమ్మ దంపతులు వ్యవహరించారు. దేవరపాటి చిన్నా, దేవరపాటి వెంకటేశ్వర్లు, సత్యాల పెంచలయ్య, బొమ్మి హరి, కన్నెమరకల రవికుమార్, బోయిన చిన్నయ్య, దేవరపాటి మాధవరావులు కమిటీ ప్రతినిధులుగా వారి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం జరుగనుంది. గతంలో చిన్నపాటి రామాలయం ఉన్న ప్రదేశంలోనే ఈ నూతన ఆలయాన్ని నిర్మించేలా కాలనీవాసులు నిర్ణయించారు. ఆత్మకూరు మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, గ్రామ నాయకులు చల్లా నరశింహారెడ్డి, గున్నం నరశింహారెడ్డి, కాటా శ్రీనివాసులురెడ్డి, కొడ్రెడ్డి రమణారెడ్డి, గడ్డం తిరుమలరెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లురెడ్డి, సీనియర్ జర్నలిస్ట్, శ్రీరామానాట్యమండలి అధ్యక్షుడు, ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు, ఎల్‌ఆర్‌పల్లి జెడ్పి హైస్కూల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మెన్ సోమా వెంకటసుబ్బయ్యలు ఈ భూమిపూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో దేవరపాటి చిన్నబాబు, దేవరపాటి బలరామయ్య, దేవరపాటి శ్రీనివాసులు, దేవరపాటి మాలకొండయ్య, దేవరపాటి ఆనందరావు, దేవరపాటి రమణయ్య, కన్నెమరకల పెంచలయ్య, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## "కంచి" దాతృత్వం -మృతులకుటుంబాలకు సాయం

### -రెండు కుటుంబాలకు 20వేలు పంపిణీ



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లావైద్యశాలలో తమ శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించిన నిత్యాన్నదాన పథకాన్ని నిరంతరాయంగా జీవితకాలం కొనసాగిస్తామని ప్రకటించి గత 9నెలలుగా సాగిస్తున్న ట్రస్ట్ చైర్మెన్, బృహత్తర నిత్యఅన్నదానప్రధాత కంచి పరమేశ్వరరెడ్డి మరో వినూత్న ఆర్థికచేయూత కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కొనసాగిస్తుండగా శుక్రవారం ఆత్మకూరులో ఇద్దరు మృతుల కుటుంబాలకు 10వేల రూపాయల వంతున 20వేల రూపాయలు ఆర్థికసాయమందించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయమందించేలా నిర్ణయించానని ప్రకటించిన "కంచి" అక్టోబర్21వతేదీ నుండే ఈ కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చారు. ఈమేరకుశుక్రవారం ఆత్మకూరులోని 17వవార్డు ప్రాంతంలో ఇటీవల మృతిచెందిన షేక్ ఖాసిమ్ కుటుంబాన్ని, 20వవవార్డుపరిధిలో మృతిచెందిన గేర్నాధం రాజయ్య కుటుంబాన్ని పరమేశ్వరరెడ్డి పరామర్శించి, ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున 20వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. మృతుల కుటుంబాల వారు దాతకు ధన్యవాదాలు తెలుపగా కంచి ప్రతినిధులు కె.వి.శేషారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డిలు మెప్మా ఆర్‌పి తాహేరా, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌చార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపిన వైసిపి ప్రభుత్వం



## -బిజెపిజినేతల నిరసన

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** వైసిపి ప్రభుత్వం పలుదపాలుగా విద్యుత్‌చార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపిందని బిజెపి నాయకులు విమర్శించారు. విద్యుత్‌చార్జీల పెంపుకు వ్యతిరేకంగా శుక్రవారం ఆత్మకూరులో బిజెపి నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. వారంతా సోమశిలరోడ్డు సెంటర్ నుండి ర్యాలీగా స్థానిక విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి అక్కడ బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, సీనియర్ బిజెపినేత, వ్యవసాయమార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి తదితరులు ప్రసంగించారు. నాడు ప్రతిపక్షనేతగా బాదుడబాదుడు అన్న ముఖ్యమంత్రి నేడు ఆయనే బాదుడుబాదాడని వారు విమర్శించారు. సామాన్యుల నడ్డివిరుస్తున్న పెంచిన విద్యుత్‌చార్జీలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఇంటిపెద్దబిడ్డనంటుండే ముఖ్యమంత్రి ప్రజలపై భారంమోపడమే పెద్దబిడ్డ పనా అని వారు ప్రశ్నించారు. పేదప్రజల జీవితాలతో చెలగాటమాడుకుంటూ వారిపై విద్యుత్‌బిల్లులు పెంచడంద్వారా సంక్షేమపథకాల లబ్దిదారుల సంఖ్యను తగ్గించే యత్నం చేస్తున్నాడని వారు ముఖ్యమంత్రిని విమర్శించారు. 9దపాలు విద్యుత్‌చార్జీలు పెంచిన ముఖ్యమంత్రి ప్రజలను మభ్యపెడుతూ మసిపూసిమారేడుకాయ చేసే యత్నంలో ఉన్నారన్నారు. వెంటనే పెంచిన విద్యుత్‌చార్జీలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు బత్తల కృష్ణయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి రాజేష్, జిల్లా కిసాన్‌మోర్చా కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, ఆత్మకూరు మండల బిజెపి అధ్యక్షుడు వాసిపల్లి సుధాకర్‌రెడ్డి, బిజెపి నాయకులు కరటంపాటి సుధాకర్, చింతలపల్లి శంకర్‌రెడ్డి, ఆళ్ళ మధుసూధనరావు, నలిశెట్టి జగదీష్, రామసుబ్బయ్య, మస్తాన్, చెంచురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి స్కూల్ లో గణిత దినోత్సవ వేడుకలు!



**పొదలకూరు మేజర్ న్యూస్** గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ 136వ జన్మదినోత్సవం పురస్కరించుకొని స్థానిక శ్రీ గాయత్రి స్కూల్ లో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండంట్ చైతన్య కుమార్ రెడ్డి రామానుజన్ చిత్రపటానికి పూల మాలలు వేసి, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, విద్యార్థులు తయారు చేసిన గణిత నమూనాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రామానుజన్ ను ఆదర్శంగా తీసుకోవాలని, కష్టపడితే ఏమైనా సాధించవచ్చని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రాజెక్ట్ నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం నిర్వహించిన క్విజ్, ప్రతిభా పరీక్ష, నమూనాల విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులకు సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఏడుకొండలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతగా పనిచేయాలి

### గూడూరు ఆర్ డి ఓ కిరణ్ కుమార్

**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణం లో శుక్రవారం జగనన్నకు చెబుతాం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు రెవిన్యూ డివిజన్ అధికారి యం కిరణ్ కుమార్ దుగరాజపట్నం, ముట్టెంబాక గ్రామాల్లో తుఫాన్, వరదల కారణంగా ఇల్లు దెబ్బ తిన్న బాధితులకు 4 వేల రూపాయలు చొప్పున నగదు అంద జేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే పేద ప్రజలకు అధికారులు బాధ్యతగా పనిచేస్తేనే ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరతాయ న్నారు. ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరాలి అందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడు తుందన్నారు. వాకాడు రాజకీయ చైతన్య కలిగిన మండలమని సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటుందన్నారు. వరద బాధితులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వము నుండి సహాయం అందిస్తుంది అన్నారు. వాకాడు సొసైటీ అధ్యక్షులు కొడవలూరు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మండలం లో పరిష్కారం కానీ సమస్యలను ప్రజలు జగనన్న కు చెబుతాం కార్యక్రమం



ద్వారా పరిస్కారం చేసుకోవాలన్నారు. ఇటీవల సంబవించిన తుఫాన్, వరదలు వల్ల తీర గ్రామాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. జడ్పీటీసీ సభ్యులు రౌతు రామకృష్ణ, మండల వ్యసాయ సలహా మండలి సభ్యులు దువ్వూరు అజిత్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే సి యం వై జగన్మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. తుఫాన్ కారణంగా తీర గ్రామాల్లో కరంటు స్థంబాలు చాలా వరకు పడిపోయాయాన్నారు. స్పందన కార్యక్రమం లో 66 అర్జీ లు అందాయి ఈ కార్యక్రమం లో తహసీల్దార్ నరసింరావు, ఎంపీడీఓ గోపినాథ్, వై కా పా నాయకులు అనిల్ రెడ్డి, మహేంద్ర,వాకాటి నాగభూషణమ్మ, వివిధ శాఖల తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ కేంద్రంలోని అభాగ్యులకు ఆహారం పుస్తకాలు సామాగ్రి వితరణ.

**బోగోలు మేజర్ న్యూస్:-**బోగోలు మండలం ముంగమూరు ఆదరణ కేంద్రంలోనీ నిర్భాగ్యులై ఆదరణ కోల్పోయిన వారికి మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో దుబాయ్ లోని ప్రముఖ వ్యాపార దిగ్గజం అయిన కండే వెంకటేశ్వర్లు యాదవ్ కి నైజీరియా దేశం యొక్క విశిష్ట అవార్డు అయినటువంటి హానరీ చీఫ్ అవార్డును ఇచ్చిన శుభసందర్భంగా చికెన్ బిర్యాని, విద్యార్థులకు బుక్స్ మరియు స్టేషనరీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోదిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడుతూ తన వ్యాపార ఉత్పత్తులను నైజీరియా దేశానికి అందించడం వల్ల తద్వారా తమ దేశ ఆర్థిక పరిపుష్టికి దోహద పడినందుకు నైజీరియా రాజు చేతుల మీద ఆదేశ ఉన్నత స్థాయి అవార్డు అయిన లిహానరీ చీఫ్‌లిఅవార్డును అందుకోవడం కావలి ప్రాంతానికి ఎంతో గర్వకారణం అని కండే వెంకటేశ్వర్లు కష్టపడి చదివి ఇంతటి ఉన్నత స్థానానికి ఎదిగి నందుకు అభినందనలు తెలియజేస్తూ వెంకటేశ్వర్లు ఇంకా అత్యున్నత స్థాయికి రావాలని మరెన్నో అవార్డులను అందుకొని భారతదేశ ప్రతిష్టను పెంపొందించి భారతదేశ కీర్తిని పెంచాలని ఆశించారు. సంస్థలో ఆదరణ పొందుతున్న పిల్లలు కొంతమంది పాఠశాలకు వెళ్లడం ఎంతో అభినందనీయమని అందుకు సింహాద్రి గారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కండే ప్రాణ మిత్రులైన వై.దాసు,ఎం.నరేష్,పి.మార్టిన్, కే.ఏసురత్నం, ఎం.మల్లికార్జున్,జి.కిషోర్,జి.దివాకర్, మీకోసం సేవా సంస్థ అధ్యక్షులు శ్రీనివాసులు ఆవులమంద,టైం టు హెల్ప్ అధ్యక్షులు నందిపాటి రమేష్, గుడ్ మాన్ ట్రస్ట్ అధ్యక్షులు సోమిశెట్టి బ్రహ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నారికేళ్ళపల్లిలో...... బాబు షూరిటీ... భవిష్యత్తు గ్యారెంటీ.



**ముత్తుకూరు డిసెంబర్ 22 (మేజర్ న్యూస్)** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నారికేళ్ళపల్లి గ్రామపంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్తులు సోమిరెడ్డికి స్వాగతం పలికారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర, తెలుగు యువత అధ్యక్షులు మునిరెడ్డి, దళిత నాయకులు పెడకాల కాంతారావు, మత్స్యకార కమిటీ విభాగం నాయకులు అక్కయ్య గారి ఏడుకొండలు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అలిముత్తు , పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు. గత టిడిపి ప్రభుత్వ హయాం లో ఎన్నో సంక్షేమ పథకాలు అందించామని ప్రస్తుతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు లేవని మాజీ మంత్రి సోమిరెడ్డి విమర్శించారు. తుఫాను సాయం కూడా కొంతమందికే ఇచ్చి మిగిలిన వారికి మొండి చేయి చూపారని మిగిలిన వారికి కూడా సాయం చేయాలని మాజీ మంత్రి సోమిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రజలు తగిన గుణపాఠం చెప్పే విధంగా ఉన్నారని మాజీ మంత్రి సోమిరెడ్డి అధికార పార్టీని ఉద్దేశించి విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# 12వ డివిజన్ వావిలేటిపాడులో అభివృద్ధి నిర్మాణ పనులకు ఎంపి ఆదాల శ్రీకారం



## డివిజన్ అభివృద్ధికి మరో 50 లక్షల రూపాయలు నిధులు

## మంజూరు చేసిన ఎంపీ ఆదాల

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్...** నెల్లూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాల్లో భాగంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి 12వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ వావిలేటిపాడు గ్రామంలో శుక్రవారం నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, డిసిసిబి మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డిలతో కలిసి అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. వావిలేటుపాడు గ్రామంలో 30 లక్షల రూపాయలు నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానిక ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధిని చూసి ఓర్వలేక అవాస్తవ ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. గతంలో ఈ ప్రాంతాల్లో లే-అవుట్లు వేసేటప్పుడు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా చేయడం వల్లే నేడు ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆ పరిస్థితులను గమనించి తాను ఇంచార్జ్‌గా బాధ్యతలు తీసుకున్నప్పటినుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో లే-అవుట్లు వేసేవారు ఖచ్చితంగా సిసి రోడ్లు, డ్రైన్స్ ఏర్పాటు చేసిన తర్వాతే అనుమతి ఇవ్వాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్, నగర కమీషనర్లకు గట్టిగా సూచించడం జరిగిందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు .ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎంపి ల్యాండ్స్ ద్వారా మరో 50 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు అనంతరం నగర మేయర్ పోట్లూరి స్రవంతి మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గాన్ని కోట్ల నిధులతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నటువంటి ఆదాల ప్రభాకర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని కోరారు 12వ డివిజన్ ప్రజలంతా ఐకమత్యంగా 12వ డివిజన్ నుంచి ఆదాల ప్రభాకర్ రెడ్డి గారికి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని ప్రజలను కోరారు నా వలన మీ ఇంట్లో మేలు జరిగిందంటేనే నాకు ఓట్లు వేయండి అని చెప్పే నాయకులు ఎవరూ లేరని అది కేవలం జగన్మోహన్ రెడ్డికి మాత్రమే ఆ ఘనత దక్కుతుందని అటువంటి నాయకుడని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ యేసు నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, క్లస్టర్ అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, 12వ డివిజన్ అధ్యక్షులు పొట్లూరు జయవర్ధన్, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, మధురెడ్డి, రఘురామిరెడ్డి, నాగేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్, అప్సర్, సమీ, రాజేష్, మధు తదితరులతోపాటు దక్షిణ మధ్య రైల్వే సభ్యులు స్వర్ణ వెంకయ్య, పార్టీ సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మోబీనా, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, ఇరుకలల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ రావు శ్రీనివాసరావు, బీసీ మహిళ విభాగం జాయింట్ సెక్రెటరీ పద్మజ యాదవ్, క్లస్టర్ అధ్యక్షులు టీవీయస్ కమల్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వార్డు సచివాల సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కేంద్ర పర్యాటక శాఖ మంత్రిని కలిసిన అంకినపల్లి

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం నల్లగొండ గ్రామంలో వెలసియున్న ప్రాచీనమైన మహిమాన్వితమైన శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డిని మాజీ ఎఫ్సీఐ డైరెక్టర్ అంకెనపల్లి ఓబులరెడ్డి విజ్ఞప్తి చేశారు శుక్రవారం ఢిల్లీలో ఆయన నివాసంలో కలిసి నల్లగొండ ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని అయినా మహిమాన్వితమైన అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఇక్కడే వెలసి అనేకమంది భక్తులకు అభయ ప్రదాతగా ఉన్నాడన్నారు అలాంటి క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా



మార్చినట్లయితే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన తెలిపారు అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సుమారు 40 కోట్లకు దేవాదాయ శాఖ ద్వారా పంపించడం జరిగిందని తెలిపారు ఆ ప్రతిపాదనలో పరిశీలించి మార్చిలో మంజూరు చేస్తామని పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఓబుల్ రెడ్డి తెలిపారు

# జిఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థోపెడిక్ వైద్య సేవలు

**వెంకటగిరి మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వెంకటగిరి లో జిఎన్అర్ ట్రస్ట్ అధినేత మరియు తెలుగుదేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ మరియు మాజీ బర్డ్ హాస్పిటల్ డైరెక్టర్ గుడారి జగదీశ్ వెంకటగిరి నియోజకవర్గం ప్రజలకు ఆర్థోపెడిక్ సమస్యలు పై వైద్యసేవలు అందిస్తున్నారు.నెలలో రెండుసార్లు డాక్టర్ జగదీశ్ వెంకటగిరి లో గంగోడు నాగేశ్వరరావు నివాసం నందు ఈ వైద్య సేవలు నిర్విరామంగా జరుగుతున్నాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు గంగోడు నాగేశ్వరరావు తన ఇంటినే వైద్యశాలగా మార్చి వైద్యం అందిస్తున్నారు. శుక్రవారం నాడు వైద్యం కోసం వచ్చిన దాదాపు 70 మందిని డాక్టర్ జగదీష్ పరీక్షించి మందులు అందజేశారు. వైద్యం కోసం వచ్చిన వారందరినీ జిఎన్అర్ ట్రస్ట్ అధినేత ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఫీజు



లేకుండా వైద్య సహాయం చేస్తున్న జిఎన్అర్ కి పట్టణ ప్రజలతో పాటు వెంకటగిరి నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ఫ్రీ క్రిస్మస్ సందర్భంగా పేదలకు బట్టలు పంపిణీ



**గూడూరు, మేజర్‌న్యూస్** నల్లయ్యగారిపాళెం గ్రామంలోని బిలీవర్స్ చర్చి నందు జరిగిన ఫ్రీక్రిస్మస్ వేడుకలో గూడూరుకు చెందిన బాస్ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో బట్టలు పంపిణీ చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో కూరపాటి ఎబినైజర్ దంపతుల దాతృత్వంతో 25 మంది మహిళలు,పిల్లలకు బాస్ స్వచ్ఛంధ సేవాసంస్థ అద్యక్షులు, యస్సీ, యస్టీ అట్రాసిటి కమిటి సభ్యులు కూరపాటి రవీంద్రబాబు ఆద్వర్యంలో అందజేయడం జరిగింది. ఈసందర్బంగా కూరపాటి రవీంద్రబాబు మాట్లాడుతూ మా పెద్దన్న చిన్నసంఘాల అభివృద్ధికి తోడ్పడుతూ ప్రతిసంవత్సరం క్రిస్మస్ కానుక ఇస్తున్నారని తెలియజేసారు. పై కార్యక్రమంలో నల్లయగారిపాళెం సంఘకాపరి ఏసుపాదం దంపతులు సభ్యులు బాబు, దిలీప్, వరమ్మ, ఎస్తేరు,,రూతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ వుడ్స్ పాఠశాలలో

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం బొమ్మరాజు చెరువు గ్రామ సమీపంలో ఉన్న ఈస్ట్ వుడ్స్ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు డి ప్రసాద్ గణిత ఉపాధ్యాయులు కోటిరెడ్డి ల ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు తదుపరి శ్రీనివాస రామానుజన్ నంబర్ అయినా 1729 నీ విద్యార్థులచే ఆ సంఖ్య ఆకారాలను ఏర్పాటు చేశారు చూసేందుకు ఎంతో ఆహ్లాదకరంగా ఆ నంబర్ కనిపించింది తదుపరి గత నాలుగైదు రోజులుగా విద్యార్థులు కష్టపడి ఎంతో ఇష్టంతో అభిమానంతో తయారుచేసిన ప్రాజెక్టు నమూనాలను ప్రదర్శించారు అన్ని తరగతులకు చెందిన విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేయడం పండుగ వాతావరణంగా మారింది అనంతరం వారు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని గణిత దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో సంతోషదాయకమని వారు అన్నారు అదేవిధంగా విద్యార్థుల ప్రదర్శన నమూనాలను వారు పరిశీలించి ఆ విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**గుర్తుపట్టుడానికి వీలులేని విధంగా గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన మండలంలోని వడ్డిపాలెం స్వర్ణముఖి నది ఒడ్డున చోటు చేసుకుంది.స్థానికులు స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా సమాచారం అందుకున్న ఎస్సై కె.శ్రీకాంత్ నది ఒడ్డుకు చేరుకొని మృతదేహన్ని పరశీలించారు.పోలీస్ వివరాలు మేరకు మృతదేహం బాగా ఉప్పిపోయి గుర్తుపట్టలేని స్థితిలో ఉందని మృతునికి సుమారు 35 సంవత్సరాలనుండి 40 సంవత్సరాల మధ్య వరకు వయసు ఉండచ్చుని వారు తెలిపారు.మృతదేహాన్ని పోస్ట్ మర్టం నిమిత్తం నాయుడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని వారు తెలిపారు.

# సృజనాత్మకత నిర్మాణమే కార్యక్రమ లక్ష్యం



## ఎంఈఓ బాలకృష్ణారెడ్డి

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించడం, సృజనాత్మకత నిర్మాణమే కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని మండల విద్యాశాఖ అధికారి 1 ఎం. బాలకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పలపాడు, సోమశిల లోని ఉన్నత పాఠశాలలో జరిగిన గణిత దినోత్సవం లో పాల్గొన్నారు. భారత గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు వినూత్నంగా తయారుచేసిన గణిత, సైన్స్ ప్రాజెక్ట్ లకు సంబంధించి వివిధ నమూనాలను పరిశీలించారు. సైన్స్ ఫెయిర్, క్రీడల పోటీలు నిర్వహణ ద్వారా విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేయడానికి వారిలో సృజనా శక్తిని పెంపొందించడం, ఆటల ద్వారా మానసిక శారీరక ఉల్లాసాన్ని పొందటానికి ఎంతో దోహద పడతాయని అన్నారు. మంచి ప్రాజెక్ట్ నమూనాలను తయారుచేసి ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరయ్యతో కలిసి అందజేశారు. సర్వతోముఖాభివృద్ధి చెందాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయ చైర్మన్ గా పెరుమాళ్ళ రవీంద్రబాబు..



### ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కి కృతజ్ఞతలు...

### మండల వైసీపీ సీనియర్ నాయకులు. కే రఘునాథ్ రెడ్డి..

**సంగం.మేజర్ న్యూస్.** కామాక్షి దేవి సమేత సంగమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్.గా పెరుమాళ్ళ రవీంద్రబాబు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా
సంగంలోని శ్రీ కామాక్షి దేవి సమేత సంగమేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ ఈవో వరప్రసాద్ నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గా పెరుమాళ్ళ రవీంద్రబాబు తో పాటు పాలకవర్గం చే ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆలయ అధికారులు,వైసీపీ నాయకులు రఘునాథ్ రెడ్డి తో పాటు పలువురు వైసీపీ నాయకులు,ప్రజలు నూతన కమిటీని పూలమాలలు శాలువాలలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పెరుమాళ్ల రవీంద్ర బాబు మాట్లాడుతూ సంగమేశ్వర స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ గా నియమించినందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి కి,ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కి, మండల వైసీపీ సీనియర్ నాయకులు కే రఘునాథ్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఆలయానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిధులు మంజూరు చేయించారని ఆ నిధులతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు అనుమాల శెట్టి రామారావు,రాంబాబు, గాంధీజన సంఘం సర్పంచ్ చందన్.కుమార్,నరేష్ , ముస్లిం మైనార్టీ నాయకులు జహంగీర్, వైసిపి నాయకులు జనార్ధన్ రెడ్డి,చంద్ర మౌళి, దుగ్గి అనిల్,సోషల్ మీడియా కన్వీనర్,ప్రసాద్, చిరివెళ్ల వేణు, తదితరులు పాల్గొన్నారు.

# డి బి ఎస్ లో ఘనంగా జరిగిన శ్రీనివాస రామానుజన్ జయంతి.




**కావలి మేజర్ న్యూస్** కావలి డివిఎస్ కళాశాలలో శుక్రవారం శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా కళాశాల కరస్పాండెంట్ డి సుధీర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ,
నేటి తరం విద్యార్దులకు శ్రీ. శ్రీనివాస రామానుజన్ మార్గదర్శకుడని పేర్కొన్నారు.
శుక్రవారం నాడు డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో భారత దేశ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి. సుదీర్ నాయుడు మాట్లాడుతూ, శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో చేసిన కృషికి గాను ఆయన స్మారక తపాలస్టాంపును భారత ప్రభుత్వం విడుదల చేశారని, ఆయనపుట్టినరోజు డిసెంబర్ 22ను జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారు. అని తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా .టి.వి రావు మాట్లాడుతూ, శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో చేసిన విశేష కృషిని కొనియాడారు. గణిత శాస్త్రంలో నూతన పలితాలను కనుకొన్ని భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాడని సృజనాత్మకథలో విద్యార్దులకు స్పూర్తి అని తెలియజేసారు. ఈ కార్యక్రమములో కళాశాల పరిపాలన అధికారి జి. రమేష్ బాబు అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కోవూరు నియోజకవర్గం అంగన్వాడి అక్క చెల్లెల్ల నిరసనలకు మద్దతుగా జనసేన



**కోవూరు మేజర్ న్యూస్** అంగన్వాడి అక్క చెల్లెల్ల విధులకు హాజరు కాకపోతే తాళాలు సచివాలయం సిబ్బంది చేత పగలగొట్టి పనులు చేయిస్తున్న సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు కాలవలు కూడా మీరు క్లీన్ చేయాల్సింది ఉంది అని ప్రభుత్వాన్ని హెచ్చరించిన అంగన్వాడి కార్యకర్తలకు మద్దతుగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ జిల్లా ఉపాధ్యక్షుడు బద్దెపూడి ఈరోజు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది రోజులుగా న్యాయమైన కోరికలు తీర్చాలంటూ అంగన్వాడీ కార్యకర్తలు నిరసనలు తెలుపుతుంటే నిమ్మకు నీరెట్టినట్లుంది ఉంది ఈ ప్రభుత్వ%శీ% అధికారం లోకి రావడం కోసం కల్లబొల్లి మాటలు చెప్పి పక్క రాష్ట్రాల కంటే వెయ్యి రూపాయలు ఎక్కువగా ఇస్తాను అన్న జగన్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా తక్కువ వేతనానికి పనిచేయించు కుంటుంది పక్క రాష్ట్రాల్లో 14,500 ఉంటే ఇక్కడ 11,000 మాత్రమే ఉంది. పక్క రాష్ట్రంలో అధికారం మారిన ప్రభుత్వం త్వరలో 18000 చేసే ప్రయత్నం లో ఉంటే మన జగనన్న ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేదుఇంట్లో ఒక చిన్న బిడ్డ, పురిటి తల్లో వృద్ధురాలు ఉంటే ఎంత కష్టమో అటువంటిది అంగన్వాడి అక్క చెల్లెలు ఇంటిలోని పనులన్నీ పూర్తి చేసుకొని ఎంతోమంది శిశు వులలో కడుపుతో ఉన్న మహిళలకు సేవ చేస్తూఎన్నో ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు గౌరవ వేతనం కాదు కనీసం వేతనం అమల్లోకి రావాలి గ్రాట్యుటీ విషయంలో ప్రభుత్వం న్యాయంగా వ్యవహరించాలి అంటూ నిరసనలు చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు అండగా జనసేన పార్టీ నిలుస్తుంది అని ఇప్పటికే పవన్ కళ్యాణ్ తెలియపరిచారు. 75 రోజులు ఎక్స్పైరీ డేట్ ఉన్న జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేసి ప్రజా ప్రభుత్వంలో మీ న్యాయమైన కోరికలు తీర్చేందుకు అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తారని తెలిపారు సిఐటియు నాయకులు మరియు అంగన్వాడీ కార్యకర్తలతో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,జిల్లా ఉపాధ్యక్షులు సుదీర్ బద్దిపూడి,కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,వర్షన్,హేమచంద్ర యాదవ్, కేశవ్,కార్తీక్,వర తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ వివేకానంద లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలను కల పాఠశాల కరస్పాండెంట్ ఎం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షలు ప్రాజెక్టు వర్కులు నిర్వహించారు ఆ పరీక్షలందు ప్రతిభ చూపిన ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను గెలుచుకున్న విద్యార్థులకు బంగారు పథకాలు షీల్డ్ లు అందజేశారు ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ అంతటి మేధాశక్తితో ప్రపంచంలో ఉన్నతమైన శిఖరాలను ఎదుర్కోవాలని మరెన్నో పథకాలతో కీర్తి ప్రతిష్టలు పొందాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు కేశవరెడ్డి నరసారెడ్డి కృష్ణారెడ్డి శ్రీనివాసులు వెంగయ్య మనోజ్ కుమార్ ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు

### చిన్నారులకు దుప్పట్లు పంపిణీ



**గూడూరు, మేజర్‌న్యూస్** పీపుల్ వెల్ఫేర్ అండ్ ఛైల్డ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ (చిల్లకూరు) ఆద్వర్యంలో చిన్నారులకు దుప్పట్లు పంపిణీ చేశారు. గురువారం ఉదయం చిల్లకూరు హరిజనవాడ భవిత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఇఓ రవూఫ్ ముఖ్య అతిధిగా పాల్గిని చిన్నారులకు పంపిణీ చేశారు. భవిత విద్యార్థులకు సంస్థ దుప్పట్లు పంపిణీ చేయడం మంచి పరిణామం అని ఎంఇఓ పేర్కొన్నారు. సంస్థ అధ్యక్షులు మల్లిఖార్జున్‌రావు, సభ్యులు హరున్‌బాబు, విజయమ్మ, భవిత ఉపాధ్యాయులు నాగరాజు, లలిత, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా ఇండియన్ మ్యాథమెటిక్స్ డే వేడుకలను నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ రమణారెడ్డి ప్రధానోపాధ్యాయులు కే దొరసానిరెడ్డిలు తెలిపారు ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు పాఠశాలలో గణితములో విద్యార్థులు రంగవల్లులు వేసినారు టాలెంట్ టెస్ట్ లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానం పొందిన విద్యార్థులకు మెమొంటోలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ సేవలను రచనలను నిరూపణలను గురించి విద్యార్థులకు తెలియజేయ చేసి వివరించారు అనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# కావలిలో వివాదం కేసులో ఐదుగురికి కత్తిపోట్లు ఒకరు మృతి.






**కావలి మేజర్ న్యూస్:** ముసునూరు గ్రామంలో ఒక వివాదానికి సంబంధించి ఒక కుటుంబానికి చెందిన ఐదుగురు వ్యక్తుల మీద దుండగుడు కత్తితో దాడి చేయగా వారిలో ఒకరు చనిపోగా మిగిలిన గాయపడి మిగిలిన నలుగురిని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. వారి పరిస్థితి పరిస్థితి విషమించడంతో నెల్లూరు నారాయణ హాస్పిటల్ కి తరలించాలని సూచించిన కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాల వైద్యులు సూచనల మేరకు నెల్లూరుకి తరలించడం జరిగింది .ఈ వివాదం కావలి వైసిపి కి చెందిన వ్యక్తులే ఈ దారుణానికి పాల్పడినట్లు విశ్వసనీయ సమాచారం అయితే కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దాడిలో గాయపడిన వారిని పరామర్శించి, మా పార్టీకి సంబంధం లేదని ఆయన వివరణ ఇచ్చారు. అనంతరం వైద్య నెల్లూరు నారాయణ వైద్యశాలలో చికిత్స పొందుతున్న గాయపడి చికిత్స పొందుతున్న వారిని ఎమ్మెల్యే పరామర్శించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ,దాడి చేసిన వారు ఎంతటి వారైనా విపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. అనంతరం కావలి డిఎస్పి వెంకటరమణ మాట్లాడుతూ, వివాదాలు ఎందువల ,ఎందుకు జరిగినవి అనే విషయాలను త్వరలో వెల్లడిస్తామని, వీలైనంత తొందరగా నిందితుల్ని పట్టుకుంటామని తెలిపారు.

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన కట్టా సుధాకర్ రెడ్డి .



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్యమేజర్ న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు, రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతిలోని ఆయన నివాసంలో శుక్రవారం వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కట్టా సుధాకర్ రెడ్డి సూళ్లూరుపేట నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై మంత్రికి వివరించినట్లు తెలిసింది. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని వైసీపీ నేతలు గత వారం రోజుల క్రితం రెండు వర్గాలుగా సమావేశాలు నిర్వహించి ఆరోపణలు,ప్రత్యారోపణలు చేసుకున్న సందర్భంగా జరిగిన భౌతిక దాడుల విషయం సుధాకర్ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డికి వివరించినట్లు తెలిసింది. రానున్న ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి ఎంపిక విషయమై చర్చించినట్లు తెలిసింది. సీఎం జగన్మోహన్ రెడ్డి నిర్ణయం మేరకు సూళ్లూరుపేట వైసిపి అభ్యర్థి ఎంపిక జరుగుతుందని,పార్టీ ప్రతిష్ట దెబ్బతినకుండా,పార్టీ విజయం కోసం కృషి చేయాలని మంత్రి పెద్దరెడ్డి సూచించినట్లు తెలిసింది. వారి వెంట నాయుడుపేట మాజీ వైస్ ఎంపీపీ నల్లు కస్తూరయ్య, కె ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ మేనేజర్ షేక్ రఫీ తదితరులు ఉన్నారు.

# ఈ రెండు నెలలు చాలా కీలకం



**- టీడీపీ - జనసేన గెలుపు కోసం పని చేద్దాం**

**- మన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి**

**- వైసీపీ వైఫల్యాలను క్షుణ్ణంగా వివరించండి**

**- నెల్లూరు టీడీపీ శ్రేణులకు పలు సూచనలు చేసిన మాజీ మంత్రి నారాయణ**

**నెల్లూరు,మేజర్‌న్యూస్:**రానున్న రెండు నెలలు ఎంతో కీలకమని... ప్రతీ ఒక్కరూ కష్ట పడిపని చేయాలని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ టీడీపీ ముఖ్య నేతలకు సూచించారు. నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజిలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి నారాయణ 28 డివిజన్లకు సంబంధించిన ప్రెసిడెంట్లతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. నెల్లూరు పార్లమెంట్ జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర టీడీపీ ప్రధానకార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలతో కలిసి ఆయన బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమ పురోగతిపై చర్చించారు. పలు కీలక అంశాలతో టీడీపీ శ్రేణులకు నారాయణ దిశానిర్దేశం చేశారు. మన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు... వైసీపీ వైఫల్యాలు, అరాచకాలను తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ... రానున్న రెండు నెలలు ఎంతో కీలకమని...పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేస్తే...2024లో విజయం ఖాయమని తెలిపారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకి తెలియజేయాలన్నారు. అదే విధంగా అధికారంలోకి వచ్చిన వైసీపీ నెల్లూరు నగరాభివృద్ధికి పూర్తిగా విస్మరించిందన్నారు. ల్లూరు పార్లమెంట్ జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ...సీఎంగా చంద్రబాబునాయుడు, మంత్రిగా పొంగూరునారాయణ గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఇందు కోసం...టీడీపీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. తదనంతరం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ... వైసీపీని ఇంటికి పంపేందుకు ప్రజలు రెడీ ఉన్నారని ఎద్దేవా చేశారు. 2024లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు, మంత్రిగా నారాయణ గెలుపు గ్యారెంటీ అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ...మాజీ జడ్పీటీసీ ముప్పాళ్ల విజేతరెడ్డి, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ లో గీతాంజలి... హవా......




**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు...రెండు రోజుల పాటు ఆత్మకూరు లో జరిగిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ లో గంగవరం గీతాంజలి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. టేబుల్ టెన్నిస్ లో సింగిల్స్, డబుల్స్ లో యస్.సాయిదీపక్ రెడ్డి , సుకుమార్ ,విజేత గా నిలిచి ప్రతిభను చాటుకున్నారు. అలాగే కళాశాల విద్యార్థి సోడవరం లోకేష్ ట్రిబుల్ జంప్, లాంగ్ జంప్, వంద మీటర్లలో విజేత లు గా నిలిచారు.గేమ్స్ లో ఛాంపియన్ షిప్ ట్రోఫీ విన్నర్ గా గీతాంజలి విద్యార్థులు తమ సత్తా చాటారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశోక్ కుమార్, సహాయ డైరెక్టర్ హరి ల శిక్షణ లో విద్యార్థులు విజయం సాధించడంతో కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు

## మాజీ సీఎంను కలిసిన మాలేపాటి సోదరులు.



**కావలి మేజర్ న్యూస్:** యువగడం పాదయాత్ర ముగింపు సందర్భంగా కావలి పట్టణం నుంచి టిడిపి ఇన్చార్జ్ మాలేపాటి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో టిడిపి కార్యకర్తలు నాయకులు యువగలం ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం అక్కడే ఉన్న మాలేపాటి తన సోదరునితో కలిసి శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గ పరిస్థితులపై ఆరా తీసినట్టు సమాచారం. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కావలి నియోజకవర్గం స్థితి,గతులపై క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నట్లు సమాచారం